దీపావళి కథల పోటీలో రెండవ బహుమతి రు. 900 లు పొందిన కథ



# చెయ్యను గాక చెయ్యను

మొక్కపాటి శివాజీ

రోజంతా ఆఫీసులో కాగితాలు వ్రాసి వ్రాసి విసిగిపోయిన ఘటాల్ని కూడా, పైకి రావాలనే ఆశ తిన్నగా యింటికి పోనిచ్చేదికాదు. అంతవరకు మనతో పాటే చేసేవారెవరికీ లేవన్ని అర్హతలు సంపాదిస్తే వన్నా, యింతకన్న మంచి ఉద్యోగం దొరుకుతుందేమోనని ఆశ! 'నీకు పై ఉద్యోగం ఇవ్వను' అని చెప్పదలుచుకున్న మహోన్నత వ్యక్తి నోట్లోంచి రాబోయే మాటల్ని మన అర్హతల బలంతో వెనక్కి నెట్టివేద్దామని...ధ్యేయం. అయితే ఏమి లాభం! శక్తిలేని ప్రజాస్వామ్యంలో, పైకిరావడానికి

కుటుంబవలసినది 'సిఫారసు'మంత్రం ఒక్కటే వని, అది మనదగ్గర లేనప్పుడు, యెగా డిగ్రీలు, డిప్లొమాలు యెన్ని ఉన్నా ప్రయోజనం లేదనీ, నాకు తెలిసి వొచ్చేసరికి చాలా కాలం పట్టింది...

ఈ కిటుకు తెలియని రోజులనాటి సంగతి. ఆఫీసునుంచి తిన్నగా యింటికిపోక, యిక్కడికీ అక్కడికీ వెళ్ళి, ఇవీ అవీ వేర్చుకుని ఆలశ్యంగా యింటికిపోవడం నాకు కొన్ని సంవత్సరాలుగా అలవాటు. ఇల్లు చేరేటప్పటికి ...అందరూ నిద్ర!

మా ఆవిడ! ఆవిడకు అసలే నిద్ర. పట్టపగలైనా, వీలైనంతసేపు నిద్రపోవడం ఆవిడ జీవితాశయం. ఈ నిద్రపోవడం అనేది, ఆమె విషయంలో ఒక నియమం... కాపరానికి వొచ్చిన కొత్తలో వాళ్ళనాన్నగారు, రెండ్రోజులకొకసారి అయినా వ్రాస్తూ ఉండేవారు: 'ఇంట్లో ఏకబుర్లో పెట్టుకుని, కాలం వృధాచెయ్యక, చక్కగా నిద్ర పొమ్మని. మూర్తీభవించిన పితృవాక్య పరిపాలన అయిన శ్రీరాముడు మరికొంచెం కీర్తి సంపాదిద్దామన్న దురాశతో మా శ్రీదేవిగా అవతరించాడేమోనని నాకు గట్టి అనుమానం. కించిత్తు లింగభేదం, కాలంతో తకావతు అన్నదే లేకపోతే, రాముడికి కట్టిన ఆ గుళ్ళు, గోపురాలు, మా యింటి ఆవిడకే కట్టించి వుందురు. నేను యెరుగున్న మట్టుకు, పితృవాక్యం, యింత విశ్వలమైన దీక్షతో— ప్రజాభిప్రాయాన్ని లెక్కచెయ్యకుండా—శిరసావహించి ఆచరణలో పెట్టిన వారు స్త్రీ పురుషుల్లోకాని, తదితరుల్లో కాని, లేరంటే లేరు.

పోతే, ... నా పాదధ్వని ... అంటే నా పాదరక్షల కర్కశ ధ్వని— వినీ అయినా ఆవిడ లేచేదికాదు. అంత కఠోరమైన చెప్పులు టోళ్ళచప్పుడు కూడా నిద్రాసాంద్రమైన ఆమె కర్ణేంద్రియ పరిసరాలకు కూడా పోలేకపోయేది. అందుచేత నాకోసం, వంటయింటిలో దయతో మిగిల్చి వుంచబడిన మెతుకుల్ని నేనే స్వయంగా వడ్డించుకునేవాడిని. ఆ దిక్కుమాలిన మెతుకుల కలికాలంలో నిద్రబిగుసుకుని తెల్లరంగులో ముంచబడ్డ చిన్న యిరువ మేకుల్లా, కొరికితే చప్పుడయేటంత కటువుగా వుంటే ముద్దముద్దకీ ఏ మంచి తీర్థమో మరికొంచెం పుచ్చుకోడం కూడా ఉండేది.

పిల్లలు ... దేవుడిచ్చిన వాళ్ళందరూ... నిద్రవిషయంలో బొత్తిగా తల్లిపోలికే. పొద్దు కూకేసరికి యే కారణంచేతయినా వాళ్ళపడుకునే ప్రయత్నంలో కనుక లేకపోతే, మాతృదేవతయొక్క రూక్షవీక్షణాలవేడికి మలమల మాడిపోవలసి వొచ్చేది. అయినా యిటువంటి చిన్నవిషయాల్లో, తల్లిమాట జవదాటేరన్న చెడ్డపేరు సంపాదించుకోకుండా, వీలయినంత తొందరలో గాఢ సుషుప్తిపాలయ్యే వారు వాళ్ళు— చేసేదిలేక.

అప్పుడప్పుడు, మా పెద్దవాడు మాత్రం, ఏ నీళ్ళకనో, పాలకనో, లఘు శంకకనో వొంకపెట్టి, నేను యిల్లు చేరేదాకా మేలుకువగా ఉందామని ప్రయత్నించేవాడు, తండ్రి యెందుండే, యింకా స్వార్థం తెలియని, ప్రేమవల్ల!

ఇంతకీ చెప్పవచ్చేదేమంటే: భోజనం, లేక తత్సమం అయినది ముగించుకుని, నా గదిలో లైటువేసుకుని, టేబిలు దగ్గర కూర్చోడం యేమిటి, ఎదురుగా తయారయేది ఒక పిచిక! కప్పుకు దగ్గరగా ఉన్న లైటు ఆ పక్షిమీద స్పష్టంగా పడుతూ వుండేది.

నేను స్విచ్చి వేసే చప్పుడుకో, వెలిగే లైటు వెలుగుకో, ఒక్కసారి గదంతా తిరిగి తిరిగి మళ్ళీ యథాస్థానం చేరుకునేదా పక్షి. మొదట్లో, నా గది పక్షులకు రహదారి అయిందనుకున్నాను. కొద్దికాలానికి పరీక్షగా చూస్తే తేలింది, అది రహదారి కాదు, పూర్తిగా నివాసమే అయిందని.

ఆ పక్షిచేసే హడావిడి మొదట్లో చిరాకు కలిగించినా, క్రమంగా నిత్యకృత్యంలో ఒక భాగం అయిపోయింది. కొన్నాళ్ళకు ఎదురుచూడ్డం కూడా మొదలుపెట్టాను. ఎలక్ట్రిక్ స్విచ్ దగ్గరకు వెళ్ళపోయినా నే 'లైటు వెలుగుతుంది' అనే భావంతో బాటు, 'పిచిక ఎగురుతుంది' అని కూడా అనిపించేది.

విశాచరం అయిన జీవితంమీద సామాధూళిలేని పరిసరాలపై, అడుక్కిపోయిన వినుగు మరికొంచెం అడుక్కి పోయినప్పుడు, ఈ యింట్లో ఎవరికీ నిద్రాభంగం కలిగించని నారాక, ఈ పిచిక్కి ఇబ్బందిగా ఉన్నది కాబోలు' అనిపించేది. కప్పుని అంటిపెట్టుకుని పైన ఎక్కడో వున్న దీపపు వెలుతురు వల్ల పిచికకు ఇబ్బంది కలుగుతున్నదా, లైటు స్విచ్చిచేసే చప్పుడువల్లనా అనే సందేహం, లోలోపల నాకు తెలిసినంతకంటె ఎక్కువగానే మెదులుతూవుండి ఉండాలి. తెల్లవార్లూ మేలుకొని పెళ్ళాడిన యిల్లాలు (రాత్రిమహాహార్యం లెండి), నిద్రాదేవి వశం అయిపోయినా, కించిత్తూ సంబంధం లేని యీ పిచికమాత్రం నాతో సహచర్యం చేయడం ఏమిటో!

ఒకరోజు! బజార్లో నడుస్తున్నాను. ఎక్కడికి వెడుతున్నానో వివరంగా జ్ఞాపకం లేదు. అంతతీరికగా బజారువెంట తిరగడానికి ఎల్లా సాధ్యపడిందో కూడా జ్ఞాపకం లేదు. కాఫీ త్రాగుతున్నాను హొటలులో. సర్వరు వొచ్చేలోపుగా పేపరుతిరగేస్తున్నా కాలక్షేపానికి.

'గృహకలహాలను నాశనం చెయ్యండి! మీ చదువువల్ల మీ గృహిణులకు నిద్రాభంగం చెయ్యనక్కరలేదు! రమా టేబుల్ లైటు సహాయంతో వెలుతురు పరిగ్గా పుస్తకంమీద మాత్రమే పడేటట్టు చేసుకోవచ్చును!!!'

...మరునాడు ప్రొద్దున్న భోజనసమయంలో అంటోంది మా ఆవిడ. 'ఉన్న దీపాలన్నీ చాలవుటండీ, ఆ కొత్త దీపం కొన్నారు?'

'సరిపోతే యెందుకు కొంటాను?' అన్నాను కంఠంలో చేయి కడుగుకుంటూ...

ఆ రాత్రి యింటి ముఖంగా సైకిలు కొంచెం హుషారుగా నడిచింది. ఏదో అలవాటులేని తొందర కనిపించింది నాకు

పడకలో, సత్కార్యం ఏదో చేసి పట్టు- (స్వంతంగా చందాయిచ్చి ఏర్పాటు చేయించుకొని) సన్మానం పొందబోతున్నట్టు...

చెయ్యి కడుక్కొని నా గదికి మామూలుగా వొచ్చి అంత ఆనందించవలసిన ఘనకార్యం మనం ఏమిచేశామా, అనుకుంటూ మామూలుగా లైటుదగ్గరకు వెళ్ళాను కొత్తగా కొన్నలైటు జ్ఞాపకం వొచ్చింది. 'ఓహో! ఈ రోజున పిచికమ్మకు నిద్రాభంగంకాదు!' అనుకుంటూ కొత్తదీపం వెలిగించాను.

యధాప్రకారం పిచికమ్మ తన మకాము నుండి బయలుదేరి గదిచుట్టూ ఒక్కసారి తిరిగి స్వస్థానం చేరుకుంది. నేను చేసిన ప్రయత్నం అంతా వృధా అయినట్టు రుజువు అయిపోయింది. 'నలభై సంవత్సరాల జీవితంలో మనం చేసిన ఏపని అక్కరకు వచ్చింది కనుక!' అనుకుంటూ పుస్తకం ముందు వేసుకొని కూచున్నాను.

'కొనుగోలుశక్తి యెక్కువయితే, ధరలు పెరుగుతవి...' ధర పెరిగినా పెరగకపోయినా, పుస్తకంలోని విషయాల అవగాహన మట్టుకు నాలో పెరగటంలేదు. ఒక అరగంట మథనపడి చేసేదిలేక, నేను ప్రత్యేకంగా పిచికమ్మ సౌకర్యంకోసం కొన్నదీపం ఆర్పేసి మంచంమీద వాలాను, ఆనాటి విద్యావ్యాసంగానికి స్వస్తిచెప్పి!

గదిలో అంధకారం వ్యాపించింది. ఒక్కసారి పిచికమ్మ మళ్ళీ గదిచుట్టూ ఎగిరి, చూరుదగ్గర తన స్థానాన్ని చేరుకుంది. దీపం ఉన్నా లేకపోయినా, నేను చదివినా చదవకపోయినా తనతో నాకు సహవాసం మాత్రం తప్పదన్నట్టు!

చాలాసేపు ఇంటికప్పువైపుకు చూస్తూ, కళ్ళు తెరుచుకునేవున్నాను. ఏదో ఆలోచన, విచిత్ర ఆలోచన! పిచికమ్మను గురించి. ఏమిటి యీ చుట్టరికం! మానవమాత్రులతో సహవాసం అంటే ఏదన్నా అర్థం ఉంది. కుక్కల్ని పెంచుకుని తమవాత్సల్యం ప్రదర్శించిన వాళ్ళున్నారు. మార్జాలాలమీద రాజ్యాలు వెచ్చించినవాళ్ళున్నారు. చిలకలని, గోరువంకలని, మైనాపిట్టలని పెంచి వాటికి మాట — మంతీ నేర్పి, ఆ చిలకపలుకులువిని, వినిపించి ఆనందంలో పరవశులయినవాళ్ళు అనేకులు. పిచికని పెంచిన వాళ్ళు — జంతుప్రదర్శనశాలవాళ్ళు తప్ప— నా యెరికిని యెవరూలేరు.

స్వతః అధికంగా ప్రేమ వ్యక్తీకరించే స్వభావంకాదు నాది. నాయెదుట యెవరైనా బాధపడుతూవుంటే, నా అదృష్టం యేమిటోగాని నాకు చీమ కుట్టినట్టు కూడా వుండదు. ఎవరైనా, ఏపనైనా చేస్తే దానికి విరివిగా కృతజ్ఞతా వాక్యాలు చెప్పుకుంటూ వాళ్ళని మంచి మాటలాడడం కూడా నాకు బొత్తిగా చేతకాని పని నా చిన్నతనంలో కూడా 'నాకోసం ఎంతశ్రమపడి అన్నం వొండావు!' 'ఎంత కష్టపడి నాకు స్నానానికి వేడినీళ్ళు అట్టి పెట్టావు' మొదలైన అనునయ వ్యాకాలతో నేను మా అమ్మను ఎన్నడూ తృప్తిపరచిన వాడిని కాదు. అసలు అటువంటి మాటలు అనాలనే నాకు తోచేదికాదు.

మా చెల్లెలు నిమిషనిమిషానికీ సానుభూతి ప్రదర్శనలు చాలా విరివిగా చేస్తూ వుండేది. ఆమె అంటే అప్పటికీ, ఇప్పటికీ మావాళ్ళకు అభిమానం హెచ్చు.

నేను కూడా కొంత సానుభూతి సంపాదిద్దామని ఒకటి రెండు పర్యాయాలు, 'నాకోసం' అని మొదలుపెట్టి, 'యింత శ్రమపడి' దాకా వొచ్చి, 'అన్నం వొండావా' అని నిరర్థకంగా వచించే బదులు, 'ఏమి వొండావు?' అని సార్థకంగా ప్రశ్నించాను. దానితో మరో నాలుగురోజులు ఆ ఉన్న గోడు కూడా చెడి నేను యెంత కర్కోటకుణ్ణో, ఎంత దయాదాక్షిణ్యాలు లేని క్రూరుణ్ణో, ఎంత కృతఘ్నుణ్ణో, మా అమ్మ విపులంగా, రావణాసురుడు, మొదలైన పురాణపురుషులతో పోల్చి ... నాకు మా చెల్లెలికి గల తేడాకూడా బేరీజువేసి వివరించేది. ఆమె కృతజ్ఞురాలు, నేను పరమ కృతఘ్నుణ్ణి. ఆమె మనస్సు నవనీతం నాదో కటికపాషాణం. రక్తం త్రాగే రాక్షసులు, పుర్రెలు మెళ్ళో వేసుకునే కాపాలికులు నయం...మంచిమాట నోటంట రాదు. మూగ!... చెవులకు వినపడదు... చెముడు, చెముడు చెముడు...

'యింత చెముడేమిటి?...'

ఉలిక్కిపడి 'ఏమిటది?' అన్నాను.

'గంటసేపట్నుంచిగావు కేక లేస్తూవుంటే చుట్టుపక్కల వాళ్ళు లేస్తున్నారు కాని మీకుమాత్రం మెలకువ రావటమేలేదు...'

'ఏం! మెలకువగానే వున్నానే!...'

'అంటే, నిద్రపోవటంలేదు. పిలిస్తే మట్టుకు పలకడంలేదు. ఏమిటా పరధ్యాన్నం?' మా ఆవిడ, అప్పుడప్పుడు ఉపయోగించే తేనె పూసిన కంఠంతో.

ఒక వ్యక్తి యింత ప్రేమ మరొక వ్యక్తిమీద చూపించినప్పుడు, దానికేదో ప్రబలమైన— ఆ ప్రేమింపబడ్డ వ్యక్తికి ప్రమాదకరమైన కారణం—ఉంటుంది. మా యింట్లో యిటువంటి సందర్భాలకు సాధారణంగా ఆర్థికమైన కారణాలుంటాయి. మా ఆవిడ ఎన్నడయినా సానునయంగా మాట్లాడితే నాకు మా చెడ్డ భయం. ఆ అనునయవాక్యాల ఖరీదు ఎంత ఎక్కువగా ఉంటుందోనని.

'నీకు నిద్దరపట్టడంలేదా యేమిటి పాపం!'

'మీరు యింటికి రానిదే నిద్ర ఎలా పడుతుందండీ, పిల్లలతో చేసిచేసి అలా వొరిగివుంటాను కాని. కళ్ళు మూత పడతాయా యేమిటి?' ధోరణి గట్టిగానే వుంది! ఖరీదు బహుశః ఒక శతమానం దాటుతుంది!

'ఇందాకటినుంచీ లేవకపోతే నిద్రపట్టింది కాబోలనుకుని, రోజూలాగే నా అన్నం నేనే పెట్టుకుని తిన్నాను...'

'తెలియదుటండీ! అన్నీ తెలుస్తూనే వుంటాయి! అయినా మీరు వడ్డించుకున్నారు కదా అని నేను మళ్ళీ లేవలేదు.'

'నిద్ర చెడగొట్టుకుని యిప్పుడు మాత్రం యెందుకు వొచ్చినట్టు?'

'అదేమిటండీ చోద్యం! పెళ్ళామన్నది మొగుడిదగ్గరకు ఏవిధా కారణం లేకుండా రాకూడదని ఏ శాస్త్రంలో వున్నది? ఏ 'లా'లో వున్నదో చెప్పండి, మీరు 'లా' కూడా చదువుకున్నారు కదా!'

నేను 'లా' చదువుకున్నానని గుర్తించి, జ్ఞాపకముంచుకుని, దాన్నీ, నన్నూ అపహాసితంగా నన్ను ప్రశంసిస్తూ ఉన్నది ఇల్లాలు, అంటే, పరిస్థితులు చాలా జటిలం అయ్యాయి అన్నమాట. అయినా కడుపుతో ఉన్నమ్మ కనకుండా...

'సాధారణంగా నిద్ర చెడగొట్టుకుని మాట్లాడడం నీకు అలవాటు లేదుకదా...'

అని...

'అదుగో! యింతలో మళ్లా దెబ్బ పొడుపు! నిద్రపోవడం లేదంటూంటేను...'

ఆమె యింకా ఏమేమి అంటున్నదో నాకు గుర్తులేదు. మెల్లిగా నిద్రపట్టింది. తెల్లవారిన తరువాత కాని మెళుకువ రాలేదు.

మరో వారం పదిరోజులు చల్లగా నడిచాయి. నడురాత్రి స్విచ్చికి, మా పిచికమ్మకు, నాకూ, యథాప్రకారంగా సహచర్యం నడుస్తూనే వుంది...

ఆ రోజు రాత్రి ..చాలా శ్రమ అయింది. చూడవలసిన కాగితాలు — మరునాటికి తయారు కావలసిన వ్యాసానికి చదవవలసినవి ఎన్నో ఉండటంబట్టి కాని, లేకపోతే యింటికి రాకుండా ఏ రోడ్డుమీదో సైకిలు తొక్కడంగా అంచుమీద నిద్రపోయి ఉందును.

యథాప్రకారం భోజనం చేసి, టేబిలు దగ్గర పుస్తకాలు ముందు వేసుకుని కూచున్నాను. పుస్తకం తెరిచి, పళ్ళు కుట్టుకునే పుల్ల కోసం చెయ్యి చాపాను. టేబిలుమీద అది కొన్ని సంవత్సరాలుగా ఉండే గ్లాసు ఖాళీ...కళ్లని చూచినా అంతే. క్రితం రోజు గ్లాసులో ఆఖరి పుల్ల ఉన్న జ్ఞాపకం. యింట్లో యెవరూ నా సామానులు పట్టనూ పట్టరూ, ఒకవేళ పట్టినా నాగా పుల్లలు ముట్టుకుని అసలు చూడరు. రాత్రి భోజనం కాగానే పళ్లు కుట్టుకునే అలవాటుకు ఏ మాత్రం అడ్డం వచ్చినా, యింట్లో తుఫాను తప్పక లేస్తుందని అందరికీ తెలుసు...

ఒక్క పుల్ల అయినా తెచ్చుకుందామని చివరిగా లేస్తున్నాను. టేబిలుకు ఎదురుగా ఉన్న పుస్తకాల అలమారు దగ్గర ఆకులు, చెత్త, గుట్టగా పడివున్నాయి. 'పనిమనిషి చేత ఈగది తుడిపించవలసిన అవసరం కూడా ఎవరికీ పట్టలేదు కాబోలును!' అనుకుంటూ లోపలికి వెళ్లాను, పుడక కోసం.

మరి కొంచెం సేపటికి, పుస్తకం కోసం అలమారు దగ్గరకు వెళ్లవలసి వొచ్చింది. నా పుస్తకాల మధ్య — సరిగ్గా అప్పుడే నాకు కావలసిన పుస్తకాలపైన — పిచిక గూడు! 'హర' 'హర' అనుకుని, పుస్తకం తీసుకోబోయాను. ఈ క్షణమాత్రం గూడు

# చెయ్యనుగాక చెయ్యను

కదిలింది. ఒక్క పరుగున పిచికమ్మ ఆ వేగం కట్టిన పిచిక గూడులోంచి బయట పడి, డేగలాగ యెగిరి స్వస్థానం చేరుకుంది. మామూలు ప్రకారం గది చుట్టూ తిరగలేదు.

ఉలిక్కి పడ్డంతపని అయి, ఉన్నచోటే నిలబడి పోయాను. ఏదో చెప్పరాని వ్యధను సూచించే కళ్లతో పిచికమ్మ నాకేసి చూసింది. ఉన్నచోట ఉండలేక, రెక్కలు రెపరెపా కొట్టుకుంటూ, అక్కడక్కడే ఎగురుతూ, మళ్లీ ఆగుతూ, కొండంత హడావిడి చేస్తోంది. తనకేసే చూడమన్నట్టు ఒకటే గొడవ...

మరునాటికి తయారు కావలసిన వ్యాసం స్మరణ కొచ్చింది. కాలక్షేపానికి వీలులేక తక్షణం పుస్తకం కేసి చెయ్యి చాపాను. పై నించి పిచికమ్మ — యింటి కప్పు ఎగరగొట్టే హడావిడి — చాపిన చెయ్యి వెనక్కి పోయింది.

ఒకసారి తొంగి చూశాను. పిచికగూడు సగం కట్టివుంది. ఆకులు, పుల్లలు — నాపళ్లకుట్టు పుల్లలన్నీ — చిందర వందరగా పడి వున్నాయి అందులోని పద్ధతి కొంత పరీక్షించిన తరువాతనే కనిపించింది. ఆకులు, పుల్లలు, ఈనెలు, చీపురుపుల్లలు మాత్రం వుపయోగించి, తన సంతానానికి నివాసం తయారు చేసింది పిచికమ్మ. గంపెడు సామాను తయారయింది...అలాగే నిలబడి పోయాను.

మరొకసారి పుస్తకం కోసం చెయ్యి చాప బోయాను. పిచికమ్మ హడావిడికి అంతు లేదు. ఆ ఎగిరే విసురికి ఇంటికప్పు పోవడమే కాకుండా, తన రెక్కలు గుండపిండి అయ్యే సంగతి కూడా మరిచినట్టుంది.

చెప్పలేనంత విసుగు వచ్చింది నా గదిలో ఉన్నదేకాక, పుస్తకాలమధ్య—సరిగ్గా నాకు అప్పుడే కావలసిన పుస్తకాలమధ్య – తను సంతానం తయారుచేసే ప్రయత్నంచెయ్యడం, నా పుస్తకం నేను తీసుకోబోతే యిలా వల్లమాలిన అల్లరిచెయ్యడం, బాగానేవుంది గొడవ! నా కాగితాల చాయకు వేసుపోతే అల్లరి! చాలా అందంగావుంది! చుట్టమై చూడవచ్చి, దెయ్యమై పట్టుకున్నట్టు... మనుష్యులమీదకంటె యెక్కువ కోపం వొచ్చింది.

కుర్చీలో కూచుని సిగరెట్టు పూర్తిగా కాల్చినా ఆకోపం పోలేదు—ఏమైనా ఆ కాగితాలు చూచితీరాలి. మరునాటి పొద్దుటికి వెళ్లకపోతే ప్రమాదం. పై అధికారుల నుండి తప్పకుండా మాటవొస్తుంది. వ్యవహారం బొత్తిగా బాగాలేదు కూడాను తనకు మాలిన ధర్మం యేమిటి అసలు! మనసని మానుకుని…ఈ తత్వం అస్సలు ప్రయోజనంలేదు. అదీకాక ఈ పిచిక ఎవరు నేనెవరు? మనుష్యుల వివాదకంటె ఈ నోరులేని పక్షియొక్క సౌకర్యాసౌకర్యాలమీద యింతశ్రద్ధ యేమిటి? నాకు అమ్మవంక చుట్టమా? అబ్బవంక చుట్టమా?

'రేపటి పొద్దుకి వ్యాసం వెళ్లితీరాలి' అని మరోసారి జ్ఞాపకంరాగానే యంత్రంలా పుస్తకాల అలమారుదగ్గరికి శరీరం నడిచింది. కదలడం పిచికమ్మ చూస్తునే ఉన్నట్టుంది. కుర్చీలోంచి లేచేటప్పటికి కొద్దిగా మొదలైన కిచకిచలు అలమారు ప్రాంతానికి వెళ్లేటప్పడికి మరీ యెక్కువై కాగితాలమీద వెయ్యడానికి చెయ్యియెత్తే సరికి బొత్తిగా పట్టశక్యం కాకుండా పోయినవి. కించిత్తు చిరాకుతో అసలుసంగతి పూర్తిగా పరిశీలించడానికి ఒక బల్లను ఆ అలమారుదగ్గరకు లాగాను.

ఆ ప్రయత్నం పిచికమ్మకు బొత్తిగా ఇష్టంలేనట్టుంది. నా చుట్టూ గిరగిరా శరవేగంతో ప్రదక్షిణ చెయ్యడం మొదలు పెట్టింది.

పిట్టగూడు చూడడం నాకు అదే మొదలు. అంతక్రితం ఎన్నడూ చూడలేదు, పుస్తకాలలో కనీసం బొమ్మలుకూడా సరిగ్గా చూడలేదు. పై భాగంలోని గజిబిజికేంగాని, లోపలిభాగం అద్భుతంగావుంది. పిచికమ్మ గడ్డి పరకలతో వెండిగిన్నె తయారు చేసింది. నున్నగా, వొయ్యారంగా గూడు పాలకడలిలా! దానిమధ్య రెండు గుడ్లు— రమావిష్ణువుల్లాగ!

గొడవ చేసిచేసి పిచిక తన స్థానం చేరుకుంది. లాభం లేదని తెలిసినట్టుంది. మెల్లిగా కాగితాలు కదిపి చూచాను. గూడు కదులుతోంది. గుడ్లు కదులుతున్నాయి! 'పిచికమ్మా! నీ పిల్లలకు వచ్చిన భయం లేదు! నా కాగితాలు జాగ్రత్తగా తీసుకుంటా'నని చెప్పాలనిపించింది. ఆమె భాష

అని...

'అదుగో! యింతలో మళ్ళా దెబ్బ పడుతుంది! ప్రశాంతం కేకం టూం టేను...'

ఆమె యింకా ఏమేమి అంటున్నదో నాకు గుర్తులేదు. మెల్లిగా నిద్రపట్టింది. తెల్లవారిన తరువాత కాని మెళకువ రాలేదు.

మరో వారం పదిరోజులు చల్లగా గడిచాయి. పగలూ రాత్రీ పిచ్చికీ, మా పిచికమ్మకు, నాకూ, యథాప్రకారంగా సహచర్యం నడుస్తూనే వుంది...

ఆ రోజు రాత్రి ..చాలా శ్రమ అయింది. చూడవలసిన కాగితాలు — మరునాటికి తయారు కావలసిన వ్యాసానికి - చదవవలసినవి ఎన్నో ఉండబట్టి కాని, లేకపోతే యింటికి రాకుండా ఏ హోటల్లోనో ప్పైకీలు తలదిండుగా అందుకుని వెళ్ళి పోయి ఉందును

యథాప్రకారం భోజనం చేసి, పేపర్లు, ఏవైనా పుస్తకాలు ముందు వేసుకుని కూచున్నాను. పుస్తకం తెరిచి, పళ్ళు కుట్టుకునే పుల్ల కోసం చెయ్యి చాచాను. టేబిలుమీద అవి కొన్ని ఎప్పుడూ నిండుగా ఉండే గ్లాసు ఖాళీ ...వెతికి, చూసినా అంతే. క్రితం రోజు గ్లాసులో సగానికి పైగా ఉన్న జ్ఞాపకం. యింట్లో నేనొక్కణ్ణే. నా సామానులు సర్దనూ సర్దరూ, ఒకవేళ ఎవరైనా వచ్చినా నా పుల్లలు ముట్టుకు అసలు చెయ్యరు. రాత్రి భోజనం కాగానే పళ్ళు కుట్టుకునే అలవాటుకు ఏ మాత్రం అడ్డం కలిగినా, యింట్లో తుఫాను తప్పక లేస్తుందని అందరికీ తెలుసు...

ఒక్క పుల్ల అయినా తెచ్చుకుందామని తప్పనిసరిగా లేస్తున్నాను. టేబిలుకు ఎదురుగా ఉన్న పుస్తకాల అలమారు దగ్గర ఆకులు, చెత్త, గుట్టగా పడివున్నాయి. 'పనిమనిషి చేత ఈ గది తుడిపించవలసిన అవసరం కూడా ఎవరికీ పట్టలేదు కాబోలును!' అనుకుంటూ లోపలికి వెళ్ళాను, పుడక కోసం.

మరి కొంచెం సేపటికి, పుస్తకం కోసం అలమారు దగ్గరకు వెళ్ళవలసి వచ్చింది. నా పుస్తకాల మధ్య — సరిగ్గా అప్పుడే నాకు కావలసిన పుస్తకాలపైన — పిచిక గూడు! 'హర' 'హర' అనుకుని, పుస్తకం తీసుకోబోయాను. ఈ షణ్మాత్రం గూడు కదిలింది. ఒక్క పరుగున పిచికమ్మ ఆ సగం కట్టిన పిచిక గూడులోంచి బయట పడి, డేగలాగ యెగిరి స్వస్థానం చేరుకుంది. మామూలు ప్రకారం గది చుట్టూ తిరగలేదు.

ఉలికి పడ్డంతపని అయి, ఉన్నచోటే నిలబడి పోయాను. ఏదో చెప్పరాని వ్యధను సూచించే కళ్ళతో పిచికమ్మ నాకేసి చూసింది. ఉన్నచోట ఉండలేక, రెక్కలు రెపరెపా కొట్టుకుంటూ, అక్కడక్కడే ఎగురుతూ, మళ్ళీ ఆగుతూ, కొండంత హడావిడి చేస్తోంది. తనకేసే చూడమన్నట్టు ఒకటే గొడవ...

మరునాటికి తయారు కావలసిన వ్యాసం స్మరణ కొచ్చింది. కాలక్షేపానికి వీలులేక తక్షణం పుస్తకం కేసి చెయ్యి చాపాను. పైనించి పిచికమ్మ — యింటి కప్పు ఎగరగొట్టే హడావిడి — చాపిన చెయ్యి వెనక్కి పోయింది

ఒకసారి తొంగి చూశాను. పిచికగూడు సగం కట్టివుంది. ఆకులు, పుల్లలు — నా పళ్ళకుట్టు పుల్లలన్నీ — చిందర వందరగా పడి వున్నాయి అందులోని పద్ధతి కొంత పరీక్షించిన తరువాతనే కనిపించింది. ఆకులు, పుల్లలు, ఈనెలు, చీపురుపుల్లలు మాత్రం ఉపయోగించి, తన సంతానానికి నివాసం తయారు చేసింది పిచికమ్మ. గంపెడు సామాను తయారయింది...అలాగే నిలబడి పోయాను.

మరొకసారి పుస్తకం కోసం చెయ్యి చాప బోయాను. పిచికమ్మ హడావిడికి అంతు లేదు. ఆ ఎగిరే విసురికి ఇంటికప్పు పోవడమే కాకుండా, తన రెక్కలు గుండపిండి అయే సంగతి కూడా మరిచినట్టుంది.

చెప్పలేనంత విసుగు వచ్చింది నా గదిలో ఉన్నదేకాక, పుస్తకాలమధ్య—సరిగ్గా నాకు అప్పుడే కావలసిన పుస్తకాలమధ్య - తన సంతానం తయారుచేసే ప్రయత్నంచెయ్యడం, నా పుస్తకం నేను తీసుకోబోతే యిలా పల్లమాలిన అల్లరిచెయ్యడం, బాగానేవుంది గొడవ! నా కాగితాల చాయకు నేనుపోతే అల్లరి! చాలా బందంగావుంది! చుట్టమై చూడవచ్చి, దెయ్యమై పట్టుకున్నట్టు... మనుష్యులమీదకంటె ఎక్కువ కోపం వొచ్చింది.

కూర్చిలో కూచుని సిగరెట్టు పూర్తిగా కాల్చినా ఆకోపం పోలేదు--ఏమైనా ఆ కాగితాలు చూచితీరాలి. మరునాటి పొద్దుకి వెళ్ళకపోతే ప్రమాదం. పై అధికారుల నుండి తప్పకుండా మాటవొస్తుంది. వ్యవహారం బొత్తిగా బాగాలేదు కూడాను. తనకు మాలిన ధర్మం యేమిటి అసలు! మనవని మానుకుని··· ఈ తత్వం అస్సలు ప్రయోజనంలేదు. అదికాక ఈ పిచిక ఎవరు నేనెవరు? మనుషుల వినోదకంటె ఈ నోరు లేని పక్షియొక్క సౌకర్యాసౌకర్యాలమీద యింతశ్రద్ధ యేమిటి? నాకు అమ్మవంక చుట్టమా? అబ్బవంక చుట్టమా?

'రేపటి పొద్దుకి వ్యాసం వెళ్ళితీరాలి' అని మరోసారి జ్ఞాపకంరాగానే యంత్రంలా పుస్తకాల అలమారుదగ్గరికి శరీరం నడిచింది. కదలడం పిచికమ్మ చూస్తునే ఉన్నట్టుంది. కుర్చీలోంచి లేచేటప్పటికి కొద్దిగా మొదలైన కిచకిచలు అలమారు ప్రాంతానికి వెళ్ళేటప్పడికి మరీ యెక్కువై కాగితాలమీద వెయ్యడానికి చెయ్యియెత్తే సరికి బొత్తిగా పట్టశక్యం కాకుండా పోయినవి. కించిత్తు చిరాకుతో అసలుసంగతి పూర్తిగా పరిశీలించడానికి ఒక బల్లను ఆ అలమారుదగ్గరకు లాగాను.

ఆ ప్రయత్నం పిచికమ్మకు బొత్తిగా ఇష్టంలేనట్టుంది. నా చుట్టూ గిరగిరా శరవేగంతో ప్రదక్షిణ చెయ్యడం మొదలు పెట్టింది.

పిట్టగూడు చూడడం నాకు అదే మొదలు. అంతక్రితం ఎన్నడూ చూడలేదు; పుస్తకాలలో కనీసం బొమ్మలుకూడా సరిగ్గా చూడలేదు. పై భాగంలోని గజిబిజికేంగాని, లోపలిభాగం అద్భుతంగావుంది. పిచికమ్మ గడ్డి పరకలతో వెండిగిన్నె తయారు చేసింది. నున్నగా, వొయ్యారంగా గూడు; పాలకడలిలా! దానిమధ్య రెండు గుడ్లు— రమావిష్ణువుల్లాగ!


గొడవ చేసిచేసి పిచిక తన స్థానం చేరుకుంది. లాభం లేదని తెలిసినట్టుంది. మెల్లిగా కాగితాలు కదిపి చూచాను. గూడు కదులుతోంది. గుడ్లు కదులుతున్నాయి! 'పిచికమ్మా! నీ పిల్లలకు వచ్చిన భయం లేదు! నా కాగితాలు జాగ్రత్తగా తీసుకుంటా'నని చెప్పాలనిపించింది. ఆమె భాష

నాకురాదు, నా భాష పిచికమ్మకు తెలియదు. ఒక్కసారి పిచిక కూర్చున్న చోటికి చూశాను.

ఏ ఉద్యోగానికో మనం దరఖాస్తు చేస్తాం. అడిగినకంటె, అందరికంటె అర్హతలు మనకు ఎక్కువవున్నయి మనకే వొచ్చి తీరాలి ఈ ధీమాతో వుండగానే ఎవరో అగస్త్యభ్రాతను, నిశానిని అధికారులు ఏరుకుంటారు. మనకు కోపం వొస్తుంది: 'ఇంత అన్యాయమా!' అని. మనం ఈ కార్యాన్ని ప్రశ్నించి మన హక్కును అమలు పరుచుకోదలచి తీసుకున్న చర్య మన పీకల మీదికి తెస్తుంది మానవకోటివిరోధమనకు కలిగే కోపం అంతులేనిది మనం ఏమీ చేయలేమని తెలుసుకున్నప్పుడు, మన నిస్సహాయత, మన బలహీనత ఆరని నిప్పులా మనని దహించేస్తిత నాకు జ్ఞాపకమొచ్చింది. అటువంటి సమయాల్లో నా కళ్ళు ఆ పిచికమ్మ కళ్ళలాగే వుండి వుండాలి.


చెయ్యి ముందుకు సాగలేదు. ఏదో శక్తి నన్ను వెనక్కి తోసివేసింది ప్రక్కమీదకు తీసుకుపోయింది నిద్రలేకుండా తెల్లవార్లూ దొర్లేటట్టు చేసింది ప్రొద్దున ఆఫీసుకు పంపి చివాట్లు తినేటట్టు చేసింది. ఉద్యోగానికి తిలోదకాలు వదులుకునేటంతవరకు తెచ్చింది......

తిండీ తిప్పలు లేకుండా ఏళ్ళతరబడి ఉండమంటే.. ఉంటాను జేబునిండా డబ్బు వుండగా, అనుభవించే శక్తి వుండగా, వైరాగ్యం లేకపోయినా, సన్యాసిలా ఉండమంటే.. ఉంటాను. సంతోషిస్తూ ఉంటాను టొమాటోకంటే మాంసానికి దగ్గరగా ఉండే ఆహారాన్ని కలలోనైనా చూడని నన్ను, పచ్చిమాంసం పళ్ళుతూ తినమంటే.. తింటాను. నిటిలో దిగుతాను, మంటలో ఉరుకుతాను, ఇంకా ఏమి చెయ్యమంటే అది చేస్తాను. కాని యింట్లో చెత్త వదుతోందన్న కారణంగా ఆ గూడుని అందులో పిల్లలుకాబోయే గుడ్లనీ అవతల పారవేసిన ఆసామీ కూతురుతో మాత్రం, ఈ కంఠంలో ప్రాణం వుండగా కాపురం చెయ్యను, ఆమె ఉన్న యింట్లో అడుగు పెట్టను, ఆ వూళ్ళో ఊపిరి కూడా తియ్యను అంటే తియ్యను... ●


ఈ 'ఎవరెడి' స్విచ్
సంవత్సరం తరువాత
సంవత్సరం చాలా
చక్కగా పనిచేస్తూ
ప్రకాశవంతమైన
కాంతినిస్తుంది.

అంతగా ఆదారనడగినవి 'ఎవరెడి' లాక్ స్విచ్‌లు కనుకనే సంయుక్త రాష్ట్రాలు 1966 సంవత్సరంలో 18 లక్షలు ఖరీదు చేసేరు.




25 రకాలకు పైగా వున్న 'ఎవరెడి' టార్చిలలో మీకు నచ్చిన దానిని ఎంచుకోండి.

బ్యాటరీలు మరియు పన్నులు అదనం.




మంచి టార్చికి 'ఎవరెడి' బ్యాటరీలు చాలా అవసరం. అవి శ్రేష్ఠమైనవి, వాడికకూ వాడికకూ మధ్య విరామంలో అవి శక్తిని కూడగట్టుకొనుటచేత తేజోవంతమైన కాంతిని ఉత్పత్తి చేస్తూ చాలాకాలం మన్నుతాయి.

950 బ్యాటరీలు ఒక్కొక్కటి 70 పైసలు, పన్నులు అదనం

షా. ప్రతాప్‌మల్ అమలోక్‌చంద్ కంపెనీ
మెయిన్‌రోడ్డు,
విజయవాడ-1.